772/12

# ఎగరేసిన బంతి

## చెల్లూరి సీతారాజేశ్వరరావు

ఉదయం తొమ్మిది గంటలయింది. కాని దివాకర్‌కి అప్పుడే తెల్లారింది. బద్ధకంగా లేచి కూర్చుని సిగరెట్ వెలిగించాడు. శైలూ అని పిలిచాడు రెండు సార్లు— మూడు సార్లు. కిచెన్‌లోకి కాలింగ్ బెల్ ఉందన్న సంగతి లేటుగా గుర్తువచ్చి విసురుగా మోగించాడు.

శైలజ వేడి కాఫీతో వచ్చేదాకా బటన్ ఆపలేదు.

"ఆపండి బాబూ చెవులు హోరెత్తిపోతున్నాయి."

"కాఫీ తెచ్చి లేపితే ఏమయింది?" చిరాకుగా అడిగాడు.

"అలా లేపినందుకు నిన్న చెంపలు పగలగొట్టారు కదా!

దివాకర్ కాఫీ త్రాగుతూ మాట్లాడలేకపోయాడు. శైలజని చూస్తూ కూర్చున్నాడు.

ఎర్రటి పట్టుచీరలో తలంటులో పెద్ద కుంకుమ గంధం బొట్టులో అమ్మ వారిలా కనిపించింది.

"రేపట్నుంచి నేను లేచినపుడే లేవాలి. ముందర లేస్తే ఒప్పుకోను."

"తొమ్మిది దాకా పడుకుంటే నాకెలా కుదురుతుంది? వంశీ స్కూలుకి పోవద్దూ."

"నో డిస్కషన్ చెప్పింది చేయడమే నీ పని" ఆమెను పట్టుకుని మంచం మీదకి లాగేడు.

"ఈ భక్తి రంజని కార్యక్రమం ఏమిటి?"

'శుక్రవారం కాదండీ'

'ముసలమ్మని పెళ్ళి చేసుకున్నట్లుంది. ఏమిటి అమ్మమ్మ పద్ధతులు. నా కిష్టం లేదని చెప్పినా నువ్వు మానడం లేదు. అంటే నమ్మల్ని సవాల్ చేస్తున్నావు.

"ఇందులో మీకు కష్టమేముంది?"

"నేను బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌ని. నా పెళ్ళాం నా కల్చర్‌కి తగ్గట్టు ఉండాలి. ఈ గణాచారి వేషాలు కట్టి పెట్టు. దేవుడు దెయ్యం ఏం లేదు. అదో బిజినెస్. నువ్వు మాకు తగ్గ స్థాయిలో ఇక నుంచి ఉంటున్నావు ఉంటావ్ దట్సాల్."

శైలజకి ఏదో చెప్పాలని ఉన్నా మాట్లాడలేకపోయింది. వాదనలు ఆమెకిష్టముండవు. 'బ్రష్ ఇవ్వనా?'

"ముందరో ముద్దు ఇవ్వు" సీరియస్‌నెస్ నుంచి బయటపడుతూ అన్నాడు.

"బాగుంది వరుస. ముందు లేవండి."

"ఎం.ఏ పాసయిన పల్లెటూరి పిల్లలా ఉంటావు. పూజల మీద ఉన్న శ్రద్ధ మొగుడి మీద లేదు కొంపతీసి నువ్వు కూడా ఏ యోగినివో అయిపోవు కదా."

శైలజ నవ్వేస్తూ "నేను యోగిని అయిపోతే మీకే లాభం. మళ్లా చక్కటి అభిరుచిగల అమ్మాయిని పెళ్ళాడవచ్చు" అంది.

"ఈ అప్సరసని వదిలేశా!" ఆమెని దగ్గరకి లాక్కుని దిండుమీదకి గెంటి రగ్గు కప్పేశాడు.

తడితడిగా ఉంది శైలజ. ష్యాంపు వాసన గంధం సువాసనలు వేస్తున్నాయి.

"మడి కట్టుకున్నానండి— వదలండి అదిగో మీ అబ్బాయి వస్తున్నాడు."

"వాడికింకా మనం చేసుకునేది తెలియదులే."

"మీ టిఫిన్ గాస్ మీద పెట్టి వచ్చాను."

"మళ్ళా చేద్దువుగాని మొగుడ్ని కూడా కాస్సేపు దేవుడనుకో ఇక్కడా పూజే కదా"

..ష్ ష్..

"ఏమిటండీ ప్రొద్దుటే—"

"రాత్రి పెగ్ ఎక్కువై నిద్రోయాను కదా ఆ వాటా ఇపుడు."

"రెండేళ్ళ కొడుకున్నా ఇంకా కొత్తగా పెళ్ళయినట్టు"

"మనం అపుడే ముసలి వాళ్ళం అయ్యామా? ఇంకా ఇది ప్రారంభమే కనుక పగలు రాత్రి."

మాటలు ఆగినయి.

దివాకర్‌కి జీవితం మీద అనంతమైన వ్యామోహం. అతడు అనుకున్న నిచ్చెనలు అందుకుని పైకి వెళ్ళాడు. సహజంగా ఆశకి అంతు ఉండదు. అతడూ అందుకున్న అభివృద్ధికి కామాయే అనుకుంటాడు. ఫుల్‌స్టాప్ అనుకోడు.

మానేజింగ్ డైరెక్టరుగా భారీ ఆదాయం. పలుకుబడి, సంఘంలో గౌరవం. అతడికి అసంతృప్తి శైలజ విషయంలోనే.

ఆమెకి అందం లేదని, చదువు లేదని కాదు. అప్సరసంటే సరిపోతుంది. అందుకే కట్నం లేకుండా పెళ్ళి చేసుకున్నాడు.

శైలజ సనాతనంగా ఉంటుంది. ఈ కాలపు

---

**శైజీ పుట్టినరోజు. షేర్ బ్రోకర్‌గా వి.ఐ.పిలకి ఆమె సుపరిచితం! నెలకి రెండు పార్టీలైనా ఏదో పేరుమీదుగా ఇస్తూవుంటుంది వ్యాపారానికి, వ్యవహారానికి కూడా. దివాకర్‌ని చూసి వచ్చి చేయిమీద ముద్దు పెట్టేసుకుంది.**

---

### కథ వెనుక కథ

ఆర్నెల్ల క్రితం ఒక అభ్యుదయ నిర్మాత నన్ను కలిసి మంచి కథ చెప్పమంటూ కోరాడు. రెండు సబ్జక్టుు చెప్పాను. ఒకటి అతనికి నచ్చింది. కాని పార్టనర్‌కి కూడా నచ్చాలని బెంగుళూరు తీసుకువెళ్లాడు. చివరికి కొత్త తరహా కథ చెప్పమన్న వాళ్లు పాతచింతకాయ పచ్చడిలా తయారు చేయించారు. బాక్సాఫీసు మార్పులన్నీ చెప్పి ఆ సబ్జక్టుమీద పనిచేస్తున్నప్పుడు 5, 6 సార్లు బెంగుళూరు వెళ్లాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టులో కాలక్షేపంగా మరో కన్నడ మ్యాగజైన్లు చూస్తుండగా ఈ కథకి బీజం ఏర్పడింది. పోటీలకి కొందరి కథలు పంపమని కోరినా రాయడం కుదరలేదు. కాలం పల్లకీ ఎక్కిస్తుంది. బోయి పని చేయిస్తుందని చెప్పడమే ఇతివృత్తం లక్ష్యం.

వందలాది రచనలు చేసినా రచనా రంగంలో నేనింకా విద్యార్థినే. పాఠకుడ్ని రెండవసారి చదివించడమే నా రచనల లక్ష్యంగా భావించాలి. మద్రాసులో ఫ్రీలాన్సర్‌గా వుంటూ చిత్రరంగానికి కథలు అల్లుతున్నాను. అనివార్యమైన కారణాలవల్ల ఫోటో పంపలేనందుకు విచారపడుతున్నాను.

—చెల్లూరి సీతారాజేశ్వరరావు



అభిరుచులకి తగ్గట్టు ఉండదు. కోపంగా సున్నితంగా ఎన్నో సార్లు చెప్పాడు.

"మిమ్మల్ని నేను మారమని కోరడం లేదే త్రాగుడు, అమ్మాయిల స్నేహం, పేకాట, రేసులు ఇవేవీ మానమని నేను ఒత్తిడి చేయడం లేదు. అవి మీ సొంత జీవితంలో ఒక భాగం. నాకూ అలాంటి ప్రయివేటు జీవితాన్ని మీకు నష్టం లేనపుడు ఎందుకు కొనసాగించలేరు."

అతడు హుషారుగా ఉన్నప్పుడు ఒకసారి నవ్వుకుని ఆమెకేసే చూస్తే అతడికి డిఫెన్సు దొరకలేదు.

'పెళ్ళంటే మార్పే. ఒప్పుకుంటాను. మానసిక మార్పుకి తయారు కాకుండా భౌతిక మార్పుని కోరడం అన్యాయం' అంది మరలా.

అతడు నియంతలా తేల్చేశాడు.'నన్ను స్వార్థపరుడను. ఏమనుకో నీ ఇష్టం నేను కోరినట్లు నువు ఉండాలి దట్సాల్.'

అతడి కోరిక అది ఆమె అలవాటది. వాటికి కలయిక లేక సంఘర్షణ. కాపురం కొత్త రోజులే కనుక పేచీలు వచ్చినా కల్సిపోతుంటారు. మరలా పేచీ పడుతుంటారు.

సంసారపు అలల్లోని జీవన నౌకలు అవి. కెరటాలకి

కదలిపోవడం తప్పనిసరి. యువ్వనాల ముక్క పరిచేస్తోంది అలల కల్లోలాన్ని.

పదిన్నరకి భోజనానికి డైనింగ్ టేబుల్ ముందు కూర్చున్నాడు. శైలజ దగ్గర నిలబడి వడ్డిస్తోంది.

"నువ్వు కూడా వడ్డించుకో. కంపెనీ ఇవ్వు." చికెన్ మసాలా కలుపుతూ అడిగాడు.

"మీరు కానియ్యండి. తర్వాత తింటాను."

"ఇంకా పూజలున్నాయా దేవిగారికి" అంటూ చికెన్ ముక్క నోట్లోపెట్టబోయాడు.

దూరంగా జరిగింది. "ఇవాళ నేను ఉపవాసం. బలవంతం చేయకండి."

పెళ్ళున నవ్వాడు. "నీకు తగ్గట్టు నేను కూడా పౌరోహిత్యాలు చేయనా! రంజుగా ఉంటుంది."

"మోసం దొంగతనం లేని ఏ వృత్తయినా మంచిదే. దేన్ని చిన్న చూపు చూడకండి."

"తింటావా తినవా" రెట్టించాడు.

"ప్లీజ్ మీరు తినేయండి రేపు మీతో తింటాను. కొంచెం నెయ్యి వెయ్యనా. సాంబార్ ఎలా ఉందో చెప్పండి" అతడ్ని మరిపించాలని మాట మార్చాలని చూసింది.

"రాస్కెల్ నా మాట లెక్కలేదటే" అన్నం పళ్ళెం విసురుగా పడేసి వాష్ బేసిన్ దగ్గర చెయ్యి కడిగేసుకున్నాడు.

"తినకుండా వెళ్ళ వద్దు. రండి వడ్డిస్తా" అంటూ చేతులు పట్టుకుని ఇల్లాలి ధర్మంగా బ్రతిమాలినందుకు ఆమె చెంపలు పగిలాయి.

పది నిముషాల్లో బట్టలు వేసుకుని బయలుదేరాడు. తలుపుకు ఆనుకుని బొమ్మలా నిలబడింది.

"అంట్లు తోముకునే దాన్ని అందలం ఎక్కిస్తే ఇలాగే ఉంటుంది. నిన్ను మార్చడమో వదిలించుకోవడమో రెంటిలో ఏదోటి చేస్తా." సిగరెట్ వెల్గించుకుని ఫ్లాట్ బయటికి వచ్చాడు. రోజూ లిఫ్ట్ దాకా వెళ్ళి అతడితో ఆరంతస్తులు దిగి కారు గేటు దాటేదాకా సెండాఫ్ ఇవ్వడం మామూలు.

లిఫ్ట్ బాయ్ లేడు. దివాకర్ లోపలకెళ్ళి డోర్ లాగేడు. శైలజ సారీ చెప్పకోడానికి వెళ్ళింది. ఆమెని చూసి బటన్ నొక్కాడు. లిఫ్ట్ స్టార్టయింది. శైలజ డోర్ బంద్ చేసి రివ్వున మెట్ల ద్వారా క్రిందకి వచ్చింది. గ్యారేజిలో జాప్ వల్ల అతడికి కొద్దిగా ఆలస్యమైంది. గేటు దగ్గర టాటా చెబుతున్న భార్యని పల్కరించలేదు. నవ్వుతున్న పెదాలు వాటంతటవే మూతబడినాయి.

"అలా ఉన్నారేం" ఏదో అంతస్థులో ఉండే బెంగాలీ మధుశీల ఆమెని ఇంగ్లీషులో అడిగింది.

మాట్లాడుకుంటు లిఫ్ట్ దాకా వచ్చారు. కరంటు లేదు. మెట్ల మీదుగా కబుర్లాడుతూ పైకి వెళ్ళారు.

రెండున్నరకి ఫోన్ వచ్చింది. 'పార్టీకి వెళ్ళాలి. రెడీగా ఉండు. ఆరున్నరకి వస్తా.'

గుడికెళదామనుకుంది. భర్త కోసం నిర్ణయం మార్చుకుంది. మరో పోట్లాటకి ఆమె తయారుగా లేదు.

దివాకర్ ఏడున్నరకి వచ్చాడు. ముఖం చిరాకుగానే ఉంది. "నేను పార్టీకి వెళ్ళాలన్నప్పుడే పనులు తగలడతాయి. లైజీ ఎదురు చూస్తుంటుంది. స్నానం చేసి వస్తాను. నువ్వు తయారవు."

టీ ఇస్తూ "నేను రెడీ వంశీకి కూడా బట్టలు వేసేశాను. మీదే ఆలశ్యం అంది."

తేరిపార చూశాడు. ప్రింటెడ్ లైట్ కలర్ కాటన్ చీరలో ఆమెని చూసి పెదవి విరిచాడు. "నీకు చీరలు లేకపోతే ఇప్పుడే పోయి తెస్తాను. మాటిమాటికి నన్ను పోట్లాడేలా చేస్తావెందుకు."

"ఈ చీర మీకు నచ్చలేదా?"

"జీన్స్ వేసుకురా. వంశీ వద్దు. ఆయాకి అప్పచెప్పు."

శైలజ ఏమీ తిరగెయ్యలేదు. అతడు కోరినట్లు తయారయి కార్లో కూర్చుంది.


సాయంత్రం సమయం. రోడ్లు రష్‌గా ఉన్నాయి. స్లోగా డ్రయివ్ చేస్తున్నాడు. శైలజ సీరియస్‌గా ఉండటం చూసి "అలా బొమ్మలా కూర్చుంటావేం?" ఈజీగా ఉండలేవూ కసిరాడు.

"నేను మీ యంత్రాన్ని కదా మాట్లాడమంటే మాట్లాడతా."

"కోపం వచ్చిందా?" ఆమె నడుం చుట్టూ చేతులు పోనిచ్చాడు. "నువ్వంటే ఇష్టం నీ పద్ధతులే అయిష్టం. భార్యగా సహకరించడం నీ బాధ్యత కాదంటే నేనేం చెప్పలేను" అన్నాడు మార్దవంగా.

ముభావంగా నవ్వింది. నిత్యం ఇలాంటి ఘర్షణలు తప్పనిసరి ఎలా రాజీ పడటం.

తనకి మాత్రం వ్యక్తిత్వం లేదా. ఫ్యూడల్ వ్యవస్థలో లాగా ఆడది అలంకార ప్రాయం కాదు నేడు. సామాజిక



నవ్వు

"నేనెన్ని జోక్స్ వేసినా నువ్ నవ్వనేనవ్వవు. మనసారా ఎప్పుడు నవ్వుతావు శేఖర్?" కోమల అడిగింది.

"నిన్ను వదిలించుకున్నప్పుడు" టక్కున చెప్పాడు.

—కోహిల (వంగారెడ్డి)

జీవితంలో కూడా ఆమె ఒక అవిభాజ్య అంశం. ... విలువ ఇచ్చే చోట భద్రతకి శూన్యం ఏర్పడుతుం భవితవ్యంపై భరోసా ఉండదు. భార్యా భర్తల సంబం భౌతికమై అనుకుంటే అది పాకుడు రాళ్ళ మీది పయన మానసిక బంధం వికసించాలంటే రెండు పట్టాల మీ రావాలి రైలు. పైన ఏకత్వమనే గొడుగుండాలి.

లైజీ పుట్టిన రోజు. షేర్ బ్రోకర్‌గా విపరీతం సుపరిచితం. నెలకి రెండు పార్టీలైన ఏదో పేరుమీద్దు ఇస్తూంటుంది. వ్యాపారానికి, వ్యవహారానికి కూడ దివాకర్ని చూసి కారుదగ్గరకి వచ్చి చేం మీదముద్దుపెట్టేసుకుంది. "మీ గురించి కేక్ క చేయకుండా ఆగేను. అరే శైలూజీ కూడా వచ్చారు. వె వెల్ మీ మిసెస్ వస్తానంటే రోజూ పుట్టిన రో చేసేసుకుంటా."

లైజీ హడావిడి చెగటుగ్గా ఉన్నా శైలజ నవ్వుతెచ్చి పెట్టు కుంది.

డిమ్ లైటింగ్. అతిథులు హాపీ హాపీ డే అంటూ రా తీశారు. మొదటి ముక్క దివాకర్‌కి తినిపించింది.

డిన్నర్‌కి ఇంకా వ్యవధి ఉంది. మినిస్టర్ గారు రావా ఆయన కాబినెట్ మీటింగ్‌లో ఉండటంవల్ల మరో గం కాని రారని పి.ఎ ఫోనిచ్చాడు.

హై సర్కిల్ బాబులు. మందు రుచిమా లోసర్కిల్ జోకులు పేల్చుకుంటున్నారు. కొంతమం మ్యూజిక్‌కి స్టెప్స్ వేస్తున్నారు. ఆడా మగా ఆనం సాగరాల్లో ఆనందో బ్రహ్మ.


శైలజ డ్రింక్ తీసుకోలేదు. కూల్ డ్రింక్ తీసుకుం రూఫ్‌గార్డెన్ గోడకి నిలబడి క్రిందరోడ్డు కేసి చూస్తోంది.

తీర్థంకర్ వచ్చి కమాన్ లేడీ స్టెప్స్ వేద్దామన్నాడు.

"సారీ" మృదువుగా చెప్పింది.

అతడు మూడో రౌండ్ లో ఉన్నాడు. "డోంట్ షే. కమాన్ లెటజ్ హావ్ ఎ నైస్ టైం నడుం" చుట్టు చేతుల పోనిచ్చి ఆమెని దగ్గరకి లాక్కోబోయాడు.

శైలజ చెంపలు వాయించింది.



# స్నేహలత

**వై. వెంకటలక్ష్మి**

ఇంటర్ ప్రథమ. వయసు 16 సం.లు. రేడియో వినడం, ప్రకృతి ఆరాధన, కలం స్నేహం హాబీలు. కేరాఫ్ దాసరి రాఘవయ్య, అత్తోట పోస్ట్, నందివెలుగు జోన్, గుంటూరు జిల్లా.

**పి. నాగేంద్ర**

వయసు 24 సం.లు కలం స్నేహం, పుస్తక పఠనం, సినిమాలు చూడడం హాబీలు. పోస్టు బాక్స్ నెం. 85, అర్దియా, కువైట్ (ఎ.జి)

**మనోహరాచారి**

వయసు 23 సం.లు. కలం స్నేహం, చెస్ ఆడడం హాబీలు. పోస్టుబాక్స్ నెం. 85, అర్దియా, కువైట్ (ఎ.జి.)

**డి. ప్రసాద్**

బి.కాం. ప్రథమ. వయసు 18 సం.లు. ఫొటోగ్రఫీ, చెస్, కారమ్స్ ఆడడం హాబీలు. సన్నాఫ్ రామానుజం, కొరసవాడ విలేజ్, శ్రీకాకుళం జిల్లా 532 214.

**ఎస్.ఎం.గౌరీశంకర్**

బి.కాం., వయసు 20 సం.లు, రచనలు చేయడం, ఫొటోగ్రఫీ, కలం స్నేహం హాబీలు. సన్నాఫ్ ఎస్.చిట్టిబాబు, సైనిక్‌స్కూల్, కోరుకొండ— 531 214, విజయనగరం జిల్లా.

**కె.వామన్**

ఇంటర్ ద్వితీయ. వయసు 18 సం.లు., క్రికెట్, సినిమాలు, పుస్తకపఠనం హాబీలు. సన్నాఫ్ కె.రామారావు, హన్మంతునిపేట పోస్ట్, పెద్దపల్లి తాలూకా, కరీంనగర్ జిల్లా — 505 174

**పి.వి.కె.మూర్తి**

ఇంటర్ ప్రథమ. వయసు 17 సం.లు రేడియో వినడం, కలం స్నేహం, పాటలు పాడడం హాబీలు, సన్నాఫ్ పి.భీమారావు, రాజీవ్‌నగర్, మర్రిపాలెం, విశాఖపట్నం — 530 018.

**ఎన్.హరినాథ్**

మెట్రిక్. వయసు 15 సం.లు ప్రకృతి ఆరాధన, సినిమాలు చూడడం, కార్టూన్‌లు వెయ్యడం హాబీలు. ఇంటి నెం.57—24—143/బి, తుమ్మడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం — 530 008.

**పి.శ్రీనివాసరెడ్డి**

మెట్రిక్. వయసు 16 సం.లు క్రికెట్ కామెంట్రీ వినడం, కలం స్నేహం హాబీలు. ఇంటి నెం. 36—46—57, కంచరపాలెం, విశాఖపట్నం — 530 008.

**మధు**

వయసు 22 సం.లు, పుస్తకపఠనం, రేడియో వినడం, సినిమాలు చూడడం హాబీలు. 17—14, పాతవూరు, నీరుగంటి వీధి, అనంతపురం — 515 005.

**ఎస్.రాజశేఖర్**

బి.ఎస్సీ ద్వితీయ వయసు 20 సం.లు, రచనలు చేయడం, కలం స్నేహం హాబీలు. సన్నాఫ్ ఎస్.రామస్వామి, బస్తినెంబర్ 14, ఇల్లందు — 507 123, ఖమ్మం జిల్లా

**పి.ఆనంద్‌వర్ధన్**

ఇంటర్. వయసు 18 సం.లు, కలం స్నేహం, పత్రికలు చదవడం, చిత్రలేఖనం హాబీలు, ఇంటి నెం: 14—73, జోగిపేట, మెదక్ జిల్లా 502 270.

**ఠాకూర్ మోహన్‌సింగ్**

బి.ఎ ప్రథమ, వయసు 20 సం.లు, రేడియో వినడం, పత్రికలు చదవడం, క్రికెట్ ఆడడం హాబీలు, ఇంటి నెం: 114, హన్మాన్ బస్తి, బెల్లంపల్లి— 504 251.

**కె.శ్రీనివాసరావు**

బి.కాం. వయసు 22 సం.లు కలం స్నేహం, చిత్రలేఖనం, పుస్తకపఠనం, హాబీలు. ఇంటి నెం: 12—11—629/10, వారాసిగూడ, సికిందరాబాద్ — 500 361.

*

---

"డెవిల్. షి ఈజ్ ఎ డెవిల్" లైజీతో స్టెప్స్ వేస్తున్న దివాకర్‌కి పోయి చెప్పాడు.

"ఇలాంటి గంగిరెద్దును ఎప్పుడూ తీసుకురాకు దివా! నా పరువు పోతుంది." అంటూ లైజీ తీర్థంకర్ పెదాల మీద ముద్దు పెట్టుకుని అతడితో స్టెప్స్ వేయసాగింది. తీర్థంకర్‌కి పొలిటికల్ లాబీలో పలుకుబడి ఉంది. అతడికి కోపం రాకుండని లైజీ ఇంకా ట్రిక్స్ ప్లే చేసింది. అతడి చేయి తన రొమ్ముల మీద ఉంచుకుంది. ఆ మానవుడు కూల్ అయిపోయాడు.

శైలజ కోసం వెళ్ళాడు దివాకర్. ఆమె మేడమీద కనిపించలేదు. క్రిందకి రాగానే డ్రయివర్ ఒకడు ఆమె వెళ్ళిపోయిందని చెప్పాడు. అతడికి తిక్క ఆగలేదు. నలుగురూ తనని చూసి నవ్వారు. నవ్వుకుంటున్నారు. రాష్‌గా ఇంటికి వచ్చాడు.

శైలజ బెడ్ రూంలో మంచం మీద బోర్లా అడ్డంగా పడుకుని ఉంది. పేపర్ వెయిట్ విసిరాడు,

"తీర్థంకర్‌ని ఎందుకు కొట్టావ్?"

"తాగి దాన్సు చేద్దామంటూ మీదపడుతున్నాడు."

"రెండు స్టెప్స్ వేస్తే మైలపడిపోతావా? నీ పాతివ్రత్యం పోయిందా" అంటూ కాలితో తన్నాడు.

"తాగినవాళ్ళంటే నేను భరించలేను."

"ఇంకా వాగావంటే నాలిక చీరుస్తాను."

"నీ పల్లెటూరి బుద్ధులు పోనిచ్చుకోకపోతే రోజూ నరకమే. వచ్చి తీర్థంకర్‌కి క్షమాపణ చెప్పు."

"నేను రాను. నేనేం తప్పు చెయ్యలేదు."

"నీ శవాన్నయినా తీసుకుపోయి అతడి కాళ్ళ మీద పడేస్తా. నన్ను రెచ్చగొట్టకు కమాన్ బిసే."

శైలజ కూడా వెళ్ళింది. తీర్థంకర్‌కి సారీ చెప్పింది."ఆడ దెబ్బలు నా చెంపలకు అలవాటే." మొరటుగా జోకేడు. అతడితో అవసరం ఉన్న వాళ్ళందరూ నవ్వారు.

ఆ సంఘటన ఇంట్లో నాలుగురోజులు కోల్డ్ వార్ సృష్టించింది. శైలజ భోజనం చేయలేదు. కనీసం పాలు కూడా త్రాగలేదు. వంశీ వచ్చీరాని మాటలతో తండ్రికి చెప్పాడు. అతడికి అర్థం కాలేదు. ఆయా చెప్పింది "నాలుగు రోజులైంది ఆమె అన్నం తిని బాస్."

శైలజ వంటగదిలో ఉంది. భర్త కోసం బిర్యానీ చేస్తోంది. వెనుక నుంచి కళ్ళు మూశాడు.

"చెప్పండి" నెమ్మదిగా అంది.

"నేనే అని ఎలా తెల్సింది?"


"నా శరీరాన్ని మీరే నొక్కుతారు కనుక."

"అంత పెద్ద మాటలు వద్దు."

తనకేసి లాక్కుని ముద్దుపెట్టుకుని "కోపాలు వస్తే మాత్రం అన్నం మానేస్తారా" అన్నాడు స్నేహంగా.

నన్ను నేనయినా శిక్షించుకోవాలి కదా.

నన్ను శిక్షించాలని ఉందా. నీ ఇష్టం నీవే శిక్ష వేసినా





అలవాటు

"జూలో ఏనుగు రోడ్డు మీదకొస్తే నీకు భయమేయలా?" సత్తెయ్యని అడిగాడు ఫ్రెండ్.

"ఎందుకు భయం? రోజూ నాకింట్లో అలవాటేగా" ధయిర్యంగా చెప్పాడు.

—ఇందుకూరి కృష్ణారావు
(విజయనగరం)

ఒప్పుకోదనుకున్నాడు. ఆధునికతకి శైలజ అంగీకారం అతడికి కొండంత బలాన్ని ఇచ్చింది.

* * *

శైలజ అప్పుడే వానలో తడుస్తూ సంతకి పోయి కూరలు తెచ్చింది. ఆరు గంటలు దాటింది. మబ్బు వానకి చీకటిగా ఉంది. కరంటు కూడా లేదు. కిర్సనాయిల్ దీపం వెల్గించి టీ పెట్టింది. వీధి అరుగు మీద కూర్చున్న భర్తకి గ్లాసు ఇచ్చింది. సెకండ్ హాండ్ సిగరెట్ మళ్ళా వెలిగించే ప్రయత్నంలో ఉన్నాడు. టీ చూసి దివాకర్ పెదవి విరిచాడు.

"ఇప్పుడు టీ తాగే సమయమా" విరాగ్గా అడిగాడు.

దాని గురించి మాట్లాడకుండా "వంశీ ఏడండీ" అంది.

"ఎదురింట్లో ఆడుకుంటున్నాడనుకుంటా."

"మీకు తెలియదా?"

శైలజ పెరిగిన వర్షంలో తడుస్తూ ఎదురింటికి వెళ్ళింది. వంశీ మండువాలో పిల్లలతో నీటి ధారల్లో కేరింతలు కొడుతున్నాడు. 'జ్వరం రాదురా' అని వాడ్ని రెండు కొట్టి ఇంటికి లాక్కు వచ్చింది. 'టీ తాగండి చల్లారిపోతుంది' అంది భర్తతో.

గ్లాసు విసిరేశాడు. "డబ్బులుంటే చూడు. విస్కీ ఎలాగూ ప్రాప్తం ఉండదు. ప్ర.సా.దుకైనా పోయి వస్తా."

"మీకు తెలియకుండా దాచుకుంటున్నానా."

"నాకు ఎదురు ప్రశ్నలు కాదు పైసలు కావాలి ప్రటా."

శైలజ తటపటాయించలేదు. మంగళసూత్రాలు తీసి అతడి చేతిలో పెట్టింది. "ఇవే మిగులుతాయి చివరగా."

"రోల్డు గోల్డు వేసుకో." వాటిని జేబులో వేసుకుని చెప్పులకోసం వెతుక్కుంటూ అన్నాడు.

"నాకేం సెంటిమెంటు లేదు. ఇవాళ సరే రేపు ఎలా తాగుతారు. ఏం అమ్ముతారు. అవకాశం వచ్చినప్పుడు ఇప్పుడే జాగ్రత్తగా ఉంటే మంచిది కదా?"

నాలుక దురద పెడుతోంది. నరాలు మత్తుకోసం కలవరిస్తున్నాయి. సుభాషితాలు చేదు జీవనం గురించి ఆలోచించే ఓపిక లేదు అతడికి. వానలో తడుస్తూ వెళ్ళిపోయాడు.

వంశీ 'ఆకలి' అంటూ ఏడుస్తున్నాడు. గుప్పెడు బియ్యం వాడి కోసం పొయ్యిమీద వేసింది. మందు మత్తులో మొగుడికి తిండి అక్కర లేదు. రాత్రికి ఓదార్చుకుంటే రేపటి బియ్యం మిగులుతాయి. తనకి తినబుద్ధి కావడం లేదు.

పొయ్యి దరిద్రానికి సంకేతికంగా సన్నగా మండుతోంది. పొగ చిమ్ముతూ పై నుంచి నీటి ధారలు పొయ్యి ప్రక్కగా పడుతున్నాయి. పెంకులు లేక వాన లోపలికి జారుతోంది.

ఆ పున్నమి నుంచి ఈ అమావాస్యకి ఆనందవనం నుంచి ఈ నైమిశారణ్యానికి పాలపొంగు నుంచి చీకటి కోణానికి. అవును. ఇది జీవితం. సూత్రాలకి లొంగదు. పల్లకీ ఎక్కిన సమయం ప్రక్కనే బోయి పని తయారుగా ఉంటుంది.

రాజకీయాలవల్ల దివాకర్ ఉద్యోగం పోయింది. దావా వేశాడు. మన న్యాయవ్యవస్థ ఖరీదైనది. ఆలస్యమైనది. కర్పూరంలా హరించుకుపోయింది ఉన్నది. ఉద్యోగం రాలేదు. దీనికి సాయం యాక్సిడెంటులో దివాకర్ కుడికాలు దెబ్బతింది. వైద్యానికి మిగలిందయిపోయింది. కుంటుతూ నడుస్తున్నాడు. కుటుంబం కుంటి నడకల్లోకి—

పట్నం ప్రియురాలు లాంటిది. డబ్బు లేకపోతే చూడదు. అక్కడ కుటుంబం ఈదలేక పల్లెకి వచ్చేశారు. పూలు అమ్మిన చోటే కట్టెలు అమ్మడం ఇష్టం లేదు.

పల్లెలో ఎకరం కొబ్బరి తోట చిన్న శిధిలాగృహం ఉన్నాయి. తండ్రి పోయినప్పటి నుండి ఇంటి బాగు లేక పశ్చిమం వైపు కూలిపోయింది. మిగిలిన నాలుగు గదుల్లో కాపురానికి దిగారు. తోట ఆదాయం చాలదు బతకటానికి. శైలజ పాదులు కూరగాయల మొక్కలు కూడా వేసింది.

పతనమైన అతడిలో పాత అలవాట్లు వ్యసనాలు పోలేదు. పడిన చోట నుంచి పైకి లేచే ప్రయత్నాలే చేయకుండా పతనం పైనే కసి పెంచుకున్నాడు. శైలజలో అనుక్షణం బతుకు భయం.

ఓ రోజు సాయంత్రం దివాకర్ ఆనందంగా ఇంటికి వచ్చి "శైలూ మనం తిండికి అవస్థపడక్కరలేదు. శివాలయం పూజారి చనిపోయాడు. అతడికి సంతతి లేదు. గ్రామ పెద్ద నన్ను పూజారిగా ఉండమంటున్నారు. నెలకి ఓ ధాన్యం బస్తా ఇస్తానట్టు అన్నాడు."

"మీకు మంత్రాలేం వచ్చు."

"చేస్తూ నేర్చుకుంటా. నేర్చుకుంటే రావా ఏం"

"మీకు దైవం పట్ల విశ్వాసం లేనప్పుడు ఎలా చేస్తారు?"

"మన నమ్మకాలు కాదు ముఖ్యం. బతకడం—"

మర్నాటి నుంచి అతడి రూపం మారింది. గుండు చేయించుకుని పిలక పెట్టుకున్నాడు. జంధ్యం వేసుకున్నాడు. భర్తలోని మార్పుకి ఆమెకి నవ్వువస్తోంది.

గ్రామ పెద్ద భూషణం నల్ల వ్యాపారాల్లో ఆరితేరినవాడు. మా వారికి ఊరికే పూజారితనం ఇవ్వలేదని శైలజ కి వారం రోజుల్లో తెల్సి పోయింది. భూషణం ఆలయం విషయాలు చర్చించడానికంటూ అతడింటికి వస్తూ ఓ చీకటి చాటున శైలజ చేయి పట్టుకున్నాడు.

'వదులు'

'నువ్వు కావాలి.'

'ఇలాంటి వేషాల నచ్చవు. వదులుతావా—'

భూషణం మందు మీద ఉన్నాడేమో. కైపుగా పట్టేసి నిన్ను చూసే మీ ఆయనకి ఉద్యోగం ఇచ్చాను. నన్ను సంతోష పెట్టవా ఇల్లు కట్టించి ఇచ్చేస్తా' అన్నాడు.

శైలజ అతడ్ని త్రోసి "పోతావా గెంటేయనా" శివమెత్తినట్లు అరిచింది.


'మీ పొగరు దించేస్తా' భూషణం వెళ్ళిపోయాడు.

దివాకర్ నౌకరీ మానిపించడమే కాకుండా దేవుడి సామాను దొంగిలించాడని కేసు కూడా పెట్టాడు. పొలం మీద అప్పు చేసి ఆ కేసు నుంచి బయటపడాల్సి వచ్చింది.

"ఇల్లు, పొలం కూడా అమ్మేసి బస్తీకి పోయి ఏదయినా వ్యాపారం చేసుకుందామా" దివాకర్ అడిగాడు.

"కాని కాలంలో అటువంటి పనులేం వద్దు. వ్యాపారాలు

మొగుడు



# సూర్యుడికై తపిస్తూ ఎగిరెగిరి దాటుతాయి అర్ధ భూమండలం... వాటికి వెచ్చదనం చేకూర్చు ఈ సరస్సు జలాలలో ప్రతిబింబించే సూర్యబింబం.



చిలికా సరస్సులోని చిరు అలలను ఉదయభానుడు మెల్లమెల్లగా అరుణ రంజితం చేసే సమయపు అద్భుత అనుభవాన్ని ప్రకృతి ఆరాధకులు ఎవరూ మరువలేరు. ఎందుకంటే, ప్రభాత కిరణాలు ప్రసరించడంతోటే, ప్రతి శీతాకాలంలో వలస వచ్చే పక్షుల కూతలు, అరుపులతో వాతావరణం నిండి పోతుంది. బంగారు వన్నె ఉల్లంకి పిట్ట మరియు మంచు బాతులాంటి కొన్ని పక్షులు సుదూర ఆశియా ఖండపు ఆర్కిటిక్ ప్రాంతాల నుండి కూడా ఎగిరి వస్తాయి. గూడు ఏర్పరచుకోవాలనే సహజ ప్రవృత్తి ప్రతి ఏటా ఈ పక్షులను వనద్వీపములతో కూడిన ఈ సుందర సరస్సు వేపుకు లాక్కొని వస్తుంది. ఈ సమయంలో ఈ స్థలం పక్షి రసికులకు స్వర్గతుల్యం. రండి, చిలికా సరస్సు తీరాన ఆనందపు అంచులను అందుకోండి.

**చేరడం ఎలా**

దగ్గరలోని విమానాశ్రయం భువనేశ్వర్‌కు ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, హైదరాబాద్, బెంగళూర్ నుండి విమాన సేవ. రాంభా (136 కి.మీ.) మరియు బర్‌కుల్ (106 కి.మీ.)—ఈ ముఖ్య టూరిస్ట్ కాంప్లెక్స్‌లకు బస్సులు, కార్లు లభిస్తాయి. దగ్గరలోని పెద్ద రైల్వే స్టేషన్లు—బాలుగావ్, చిలికా మరియు రాంభా (హౌరా-మద్రాస్ లైన్).

**బస ఎక్కడ చేయాలి**

పంథ్ నివాస్-రాంభా, ఫోన్: 46, బర్‌కుల్, బాలుగావ్ ఫోన్: 60. బాలుగావ్‌లో అశోక్ హోటల్, ఫోన్: 8 & 9.

**టూర్లు**

ఒటిడిసి ద్వారా నియమిత టూర్లు నిర్వహింప బడుతాయి. వివరాలకై వీరిని సంప్రదించండి: టూరిస్ట్ ఇన్‌ఫార్మేషన్ ఆఫీసర్, ఉత్కల్ భవన్, 55 లెనిన్ సారణి, కలకత్తా ఫోన్: 243653. ఉత్కాలికా బి/4 బాబా ఖరక్ సింగ్ మార్గ్, క్రొత్త ఢిల్లీ ఫోన్: 344580 మరియు జయదేవ్ మార్గ్, భువనేశ్వర్, ఫోన్: 50099.

**ఉపయుక్త కాలం**

అక్టోబర్ నుండి మార్చి వరకు పర్యటనకు ఉత్తమం.

Discover India

Discover yourself

## భారత దేశంలో పూర్తి ప్రపంచం చూడగలరు.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టూరిజం
గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

Rediffusion/DT/5344 b TL

# ఒకసారి ఏమయిందంటే

## తిరిగొచ్చిన కథ

నేనో రచయిత్రిని. కథలు, వ్యాసాలు వ్రాస్తుంటాను. వాటిని కవర్లలో పెట్టి పత్రికలకు పంపిస్తుంటాను.

ఒకసారి ఒక కథ రాసి కవరులో పెట్టాను. ఆ కథను ఆంధ్రభూమికి పంపిద్దామనే ఉద్దేశంతో కవరు మీద ఆంధ్రభూమి అడ్రసు వ్రాశాను. ఒకవేళ కథ నచ్చకపోతే తిప్పిపంపించడానికి నా చిరునామాను మరో కవరుమీద రాశాను.

నా అడ్రస్‌వున్న కవరు ప్లస్ కథ ఆంధ్రభూమి అడ్రస్ రాసిన కవరులో పెట్టి మా పనిపిల్లను పిలిచాను. దాంతో

"చూడూ.. పోస్టాఫీసుకు వెళ్ళి ఈ కవరుకి తగినన్ని స్టాంపులు అంటించి, అన్నే స్టాంపులు లోపల కవరుకి కూడా అంటించి తిరిగి కవరులోపెట్టి పోస్ట్ చేసిరా" అని చెప్పాను.

కాస్సేపటికి తిరిగివచ్చింది పనిపిల్ల. 'మీరు చెప్పినట్లే చేశానమ్మా' అని చెప్పింది. ఇక ఆ కథగురించి తెలియాలంటే అంటే ప్రచురించిందీ లేనిదీ తెలియాలంటే కనీసం రెండు మూడు నెలలయినాపడుతుందని దాని గురించి మరిచిపోయాను.

కానీ ఆశ్చర్యపడాల్సిన విషయం ఏమిటంటే ఆ కథ మరునాడే తిరిగి వచ్చింది. పోస్ట్‌మాన్ కవరు నాకు అందివ్వగానే నేను కంగారుపడ్డాను. గబగబా కవరు తెరిస్తే ఇంకేముంది నా కథ. పంపినవన్నీ జాగ్రత్తగా తిరిగి వచ్చేశాయి. నాకు అర్థం కాలేదు. వెంటనే పనిపిల్లను పిలిచి సంగతేమిటని నిలదీసి అడిగాను. జరిగిందంతా ఆ పిల్ల అప్పుడు చెప్పింది.

నేనిచ్చిన కవరు తీసుకొని ఆ అమ్మాయి పోస్టాఫీసుకు వెళ్తుంటే కవరు జారి కిందపడిందట. దాంతో కవరుకి బురద అంటుకుందట. అవి పోస్టు చెయ్యడానికి భయపడి ఆ విషయం నాకు



తెలుపకూడదని, ఏ కవరైతేనేం అని ఆంధ్రభూమి అడ్రసున్న కవరు లోపలపెట్టి నా అడ్రసున్న కవరుకి స్టాంపులంటించి పోస్ట్ చేసేసిందట.

పాపం ఆ పిల్లకు కవరు మారితే అడ్రసుకూడా మారుతుందనే విషయం తెలీదు. ఏ కవర్లో పెట్టినా పోస్టు డబ్బాలో వేస్తే చేరాల్సిన చోటికి చేరుతుందని అనుకుందట.

ఆ పిల్ల అలా చెప్పగానే నా కోపం అంతా ఎగిరిపోయి విపరీతమైన నవ్వు వచ్చింది. ఆ అమ్మాయి తెలివి తక్కువతనానికి 'పాపం' అనుకున్నాను.

—పి.షహనాజ్ బేగం

(కనిగిరి)

*

---

వ్యవహారాలు ఇలాంటప్పుడు లాభించవు"అందామె.

ఆమె మాటలు వినే ఆలోచన లేదతడికి. రెండూ బేరం పెట్టాడు. భూషణం అమ్మకం పొసగనీయడం లేదు. లేకపోతే ఈపాటికి రూపాయలు వచ్చిపడేవే.

బతికి చెడినవాడు దెబ్బ తిన్న పులి లాంటివాడు. అశాంతి కుదిపేస్తూ ఉంటుంది. నిన్నటి పాయసం అది. కాని నేటి ఆకలి అది తీర్చలేదు.

సంసారంలో సరిగమలు అదృశ్యమై ఆకలి కేకలు విజృంభించాయి.

"మీరేదయినా ఉద్యోగం చేయండి లేకపోతే సంసారం ఎలా గడుస్తుందండి మనం పస్తున్నా వంశీని అలా ఉంచలేముకదా."

"మల్టీ నేషనల్ మానేజింగ్ డైరెక్టరు చేసిన వాడ్ని గుమస్తా చేయనా? షేవ్ డోంటాక్ రాట్."

నవ్వుతూనే అంది."పూజారి అవతారం ఎత్తారుకదా".

"దేవుడ్ని నమ్ముకుంటే మంచి జరుగుతుందేమోనని అంగీకరించాను."

"మరి ఎలా బ్రతుకుదాం."

"అద్భుతమైన పథకాలు వేస్తున్నాం ఫలిస్తాయి అవి. నిన్న ఓ జోతిష్కుడు నా చేయి చూసి మహారాజు జాతకం అన్నాడు. మళ్ళా దశ తిరుగుతుందన్నాడు."

"మీరు డబ్బులివ్వాలంటే అలాగే చెప్పాలి."

"నీకు నమ్మకం లేకపోవచ్చు. మాకుంది. ఫలించాక వచ్చినట్లు నమ్ముతావు."

ఏమి ఎలా చేయబోతున్నాడో పథకమేమిటో చెప్పలేదు. వాస్తవాన్ని వాయిదా వేసేవాడు మిధ్యావాది.

గాలిగా బ్రతకడం ఆమె కిష్టంలేదు. కరణం మంచివాడే. అతడి సాయంవల్ల కాన్వెంటులో నాలుగువందలకి టీచర్‌గా చేరింది.

"నువ్వు ఉద్యోగం చేస్తే మా పరువేం కావాలి."

"నేనేం తప్పు చేయడం లేదు. మీ పరువెలా పోతుంది."

"ఇలాంటి ముష్టి ఉద్యోగాలు మా కిష్టముండవు."

"ఆ నాలుగు వందలయినా ఎలా వస్తాయి. మీరు ఏదయినా చేస్తానంటే డబ్బు సంపాదిస్తానంటే నేను మానేస్తా."

దివాకర్ బీడీ వెలిగించి నిండుగా పొగ వదిలాడు."మేం కుంభస్థలాలే కొడతాం ఓపికపట్టు."

"555 సిగరెట్ కాల్చిన మీరు బీడీ కాలుస్తున్నారు. అంటే సమయానుకూలంగా సర్దుకుంటున్నారు కదా. మీరు సంపాదించి కుటుంబం నడపలేనపుడు ఆ భాధ్యత నేనెందుకు తీసుకోరాదు."

భార్యని క్రాస్ చేయలేకపోయాడు. కాస్సేపు ఆగి"మీ నాయన్ని అడిగి పదివేలు పట్టుకురా బిజినెస్ స్టార్టు చేద్దాం" అన్నాడు.

"పతనమయి పుట్టింటికి పోగూడదు" అంది ఆత్మాభిమానంగా.

ఆమె చేయదని తెలిసే మామగారికి ఉత్తరం రాశాడు. కూతురి కాపురం కోసం ఆయన పదివేలు ఇచ్చి వెళ్ళాడు. దివాకర్‌లో నిద్రాణమైన కోరికలు లేచాయి. విస్కీ, రేసులు, అమ్మాయిలు పది రోజులు పదివేలు పట్టు

---

### ఆంధ్రభూమి గాంధీటెక్స్ బహుమతులు 3వ వారం ఫలితాలు

ఆంధ్రభూమి అడపడుచులకు గాంధీటెక్స్ కాటన్ శారీస్ బహుమతి పథకంలో మూడవవారం కానుకలు

ఆల్‌కరెక్ట్‌గా వచ్చిన కూపన్‌లు 2. వారికి గాంధీటెక్స్ కాటన్‌శారీస్ పంపిస్తున్నాం.

విజేతలు: 1.బి. రాజమణి (సికింద్రాబాద్) 2. యస్.శాంత (విజయవాడ)

సొల్యూషన్: 1 1, 2 2, 3 3, 4 4, 5 5, 6 7, 7 8, 8 9, 9 10, 10 6.

(నాల్గవవారం ఫలితాలు వచ్చేవారం)

ంపోయాయి.

శైలజ అలా చేశారేం అని అడగలేదు. కాన్వెంటుకి ఫీజు వస్తోంది. గిర్ల్సీ ఫీజు ఆమె అడుగుతుందని ఇంటికి రాలేదు. రెండ్రోజులు భోంచేయలేదు.

బతిమాలి మొగుడిచేత అన్నం తినిపించింది. పది వేల ప్రస్తావన తెచ్చి పోట్లాట పెంచుకోవాలని లేదామెకి. డబ్బు ఎలాగూ రాదు ఘర్షణ దేనికి.

స్కూలు వదిలేసే సమయానికి వాన కురుస్తోంది. గంటయినా ఆగలేదు. ఇంకా ఎక్కువ అయింది. గొడుగున్న వారు వెళ్ళిపోయారు. రమణ మూర్తి అనే టీచర్ శైలజ మరోఇద్దరు పిల్లలు ఆగిపోయారు. వాళ్ళ అమ్మలు రావడంతో పిల్లలు వెళ్ళిపోయారు కాస్సేపటికి దివాకర్ గొడుగు తెచ్చాడు.

ఇంటికి వచ్చాక గాలివాన ప్రారంభమైంది.

"ఆ చీకటిలో వాడు నువ్వు ఏం చేస్తున్నారేం."

ఆమె మ్రాన్పడిపోయింది.

"నేను పానకంలో పుడకలా వచ్చానేమో."

"మీరు ఏం మాట్లాడుతున్నారు?"

"ఆరున్నర కోట్ల మంది మాట్లాడే తెలుగు..అర్థం కావడం లేదా వాన వేషం మీద వాడితో."

మధ్యలో అరిచింది. "దారుణంగా మాట్లాడకండి. ఆడది మగాడు ఉంటే నీచ సంబంధాలేనా."

"ఆడది మగాడు చేసుకునే పని అదే కనుక. ఇల్లు గడుపుతున్నావని వెధవ్వేషాలు వేస్తే సహించను."

దివాకర్ మరో కొన్ని హాట్ డైలాగ్స్ కూడా శీలపరీక్ష నిమిత్తం ఆమెనివస్త్ర చేసి పరిశీలించాడు.

"మీరు భౌతికంగా కాదు మానసికంగా ఘోరంగా పతనమయ్యారు." వెక్కి వెక్కి ఏడ్చింది.

అతడికి వేరే కాలక్షేపం ఏం లేదు. ఆమెను నాలుగు వాయించి బూతులు తిట్టి పర్స్‌లో ఉన్న రెండు రూపాయలు తీసుకుని మందుకి వెళ్ళిపోయాడు.

భౌతికమైన శిక్షలకి ఆమె బాధపడలేదు. మానసికంగా పతనమైన భర్తతో కాపురం చేయడం ఎలా ఆమె ముందున్న ప్రశ్న అది. స్నేహం లోపించినా అనుమానాలు రేగేక ఇంకా దగా చేసుకోవడం ఎలా.

భర్త యొక్క నిజ ప్రవర్తన కాదని పతనమైన వేళ ప్రకోపించిన పైత్యమని ఆ భారతీయ ఇల్లాలు సర్దిచెప్పుకుంది.

రెండ్నెళ్ళ తర్వాత ఓ ఉదయం భార్యని స్నేహంగా పలకరించి శైలూ "ఓ యాభై రూపాయలు చూడు మా బంధువులింట్లో పెళ్ళికి అమలాపురం పోవాలి" అన్నాడు.

"ఎవర్నయినా అడిగితెస్తా మధ్యాహ్నం. వంశీని కూడా తీసుకువెళతారా."

"వాడెందుకు" అని "సర్లే తీసుకుపోతా" అన్నాడు.

నాలుగు రోజుల్లో పెళ్ళి నుంచి ఆనందంగా తిరిగి వచ్చాడు. శైలజని లాగి ముద్దు పెట్టేసుకుని "మనకి మంచి రోజులు వచ్చేశాయి. ఈ పల్లెలో బాధలు పడక్కర్లేదు" అన్నాడు.

"ఉద్యోగం సంపాదించారా?"

"నువ్వో కూలి మనిషివి. ఎప్పుడూ ఉద్యోగాలే. అన్నట్లు మనం రేపు అమలాపురం బయలుదేరాలి. స్కూలుకి సెలవు పెట్టేరా."

"మళ్ళీ పెళ్ళి ఉందా ఏం. నేనెందుకు—"

అతడు చెప్పింది విని ఆమె అదిరిపోయింది. పగలే చీకటి దడ, భయం, ఆశ్చర్యం, బాధ.

దక్షిణామూర్తి అనే లక్షాధికారయిన ముసలాడికి వంశీని దత్తతకి ఇచ్చేశాడు.

"దక్షిణామూర్తికి రెండు సార్లు హార్ట్ ఎటాక్ వచ్చింది. ఈ సారి వచ్చిందా టపా కట్టేస్తాడు. బిడ్డతోపాటు ఆస్తి కూడా మనదే అవుతుంది. భారీ ఎత్తున వ్యాపారాలు చేస్తాను. గతంకంటే వైభవంగా ఉండొచ్చు."

మాట్లాడుతున్న మొగుడు మనిషిలా కాకుండా మృగంలా కనిపించాడు. రూపాయిల బస్తాలెత్తుకున్న ఆశపోతులా ఉన్నాడు. "బిడ్డని అమ్ముకోవడం ఏమిటండీ."

"మనం ముసలి వాళ్ళం అయ్యామా? కావాలని చెప్పు కడుపు చేసేస్తా" బండగా జోకేశాడు.

తనని పట్టుకుంటే ముళ్ళు గీసుకున్నట్లుంది. విడిపించుకుంది. కంపరం వస్తోంది.

"ఆడవాళ్ళకి ఆలోచనలు భయాలు ఎక్కువ. కలవరపడవద్దు. మన బిడ్డకేం భయం లేదు."

"మంచిది"

"నువ్వు వస్తున్నావు కదా."

"మీరు రమ్మంటే ఎందుకు రానండీ."

వంటింట్లో పొయ్యి వెలిగించడానికి వెళ్ళింది. దివాకర్ వచ్చి "టౌన్‌కి పోయి సినిమా చూసి హోటల్లో భోం చేసి వద్దాం" అన్నాడు.

ఆమె తర్కించలేదు. కొడుకుని ఎత్తుకుని కూడా నడిచింది బస్ స్టాండుకి.

"శైలూ కోపం వచ్చిందా వంశీని దత్తుకీయడం."

"నాకెందుకు కోపం ఎందుకండి మీ కొడుకు అమ్ముకుంటారు. చంపుకుంటారు మీ ఇష్టం నేనేం చెప్తా."

"నేను చేసింది మంచిదని నువ్వే ఒప్పుకుంటావు. ఈ వెధవ దరిద్రం ఎన్నాళ్ళు అనుభవిస్తాం."

సినిమా నుంచి ఇంటికి వచ్చాక విస్కీ లాగించి భార్య చీర సవరించబోయాడు. 'ఒంట్లో బాగోలేదు' అంటూ తిరస్కరించింది.

"నాలుగు రోజులుదాకా మనం ఇవ్వాళ్ళ పెలవా."

కొడుకుని తీసుకుని చాప తీసుకుని పడుకుంది. "ఇవాళయినా మమ్మల్ని విడదీయకండి."

వంశీని హత్తుకుని పడుకుంది. తన రక్తాన్ని అమ్మకం. నవమాసాల బాధకి వెల! మాతృత్వానికి ఖరీదు. ఆమెలో సెలయేళ్ళ లాంటి కన్నీళ్ళు. కొడుకు ఇంకా గట్టిగా హత్తుకుని ఏడ్చేసింది. తల్లిగా, కల్పవల్లిగా బిడ్డమీద అనుబంధానికి రూపాయిలు గండి కొడుతున్నాయి. భర్త పాశవిక ఆశ బాణమౌతోంది.

మర్నాడు ముగ్గురూ తరలివెళ్ళారు. దక్షిణామూర్తి పదిమందికి తెలిసే కార్యక్రమం కనుక దత్తత భారీగా చేస్తున్నాడు. పందిళ్ళు వేసారు. శుభలేఖలు పంచారు. భారీగా విందులకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పిల్లవాడితో రాగానే మరో పదివేలు దివాకర్‌కి ఇచ్చాడు. దివాకర్ విస్కీ మత్తులో పులి అడుగులు వేస్తున్నాడు.

వందలాది బంధుమిత్రుల ఎదురుగా దత్తత ప్రారంభమయింది. శైలజ కొడుకుని ఎత్తుకుని పురోహితుడు చెప్పిన తంతు చేస్తోంది.

తలంటు పోసి కొత్తబట్టలు వేసి 'అబ్బాయిని తీసుకురండి' అన్నాడు పురోహితుడు. అలా వెళ్ళిన శైలజ ఎంత సేపటికీ రాలేదు. ఓ కుర్రాడు దివాకర్‌కి చీటీ ఇచ్చాడు.

"శ్రీ దివాకర్,

నమస్తే, ఆశాభంగం చెందారా? నా సంఘర్షణ ఇప్పటికి రూపం వచ్చింది. ఏం చేయమంటారు. అవసరమైన నీతులు చెబుతూ అవసరమైనంతగానే ఆలోచించే కంప్యూటర్ సంస్కృతిలో వున్నాం మనం. వ్యక్తికి, వ్యవస్థకి కొన్ని పరీక్ష సమయాలుంటాయి. నిగ్రహం చూపించలేని వారు పిచ్చివాళ్ళతో సమానం.

ఎదగడానికి కొడుకుని అమ్మేశారు. మళ్ళీ పతనమై ఎదగడానికి నన్ను అమ్మేయవచ్చు. నా శీలాన్ని బేరం పెట్టవచ్చు. మీ సంస్కారం డబ్బు పోవడంతో రంగు వెలసిన బొమ్మయింది.

ఇంకా మిమ్మల్ని మొగుడనుకునే ఆడమనసు నాకు లేదు. మీతో జూదం కాపురం చేయలేను. నా బిడ్డతో మీకు దూరంగా వెళ్ళిపోతున్నా. కొన్నాళ్ళు వాడిని పోషిస్తే చాన్నాళ్ళు నన్ను ఆదుకుంటాడు.

మీరు జీవితాన్ని వ్యాపారం చేస్తే భరించలేకే వైదొలగిపోతున్నా. నమస్తే! శైలజ"

దివాకర్‌లో చలనంలేదు.

*

త్వరలో

మరణ వాంగ్మూలం

—మాకల సీతారామరావ్